


## నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 220 శనివారం 22 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

### రాయపూర్‌లో మూడ్రోజుల పాటు
## డిజిపిల సమావేశం
హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు




### శ్రీవారిని దర్శించుకున్న
## రాష్ట్రపతి
- ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి




### త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్
# యూనివర్సిటీ

● ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
● జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి కోరారు.



## హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి మిగతా2లో...

### అబద్దాల ప్రచారంలో
## కెటిఆర్ దిట్ట

గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు





### పూర్తికాలం సిఎంగా
## సిద్దరామయ్యే...
- ఊహాగానాలకు తెరదించిన డికె




**బెంగళూరు,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** కర్ణాటకలో సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆ పదవిని కట్టబెట్టబోతున్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు మిగతా2లో...

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ
పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు
హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ




**అమరావతి,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం మిగతా2లో...

### దుబాయ్ ఎయిర్ షోలో
## ప్రమాదం
ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్




**న్యూఢిల్లీ, నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. మిగతా2లో...

### తెలంగాణలో భారీగా
## ఐపిఎస్‌ల బదిలీ
- పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం



**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్దంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మిగతా2లో...




### పంచాయితీ రిజర్వేషన్లపై
## కసరత్తు
నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ
ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు

**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ మిగతా2లో...

## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

● నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు ● భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా ● నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
● మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిం చారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. మిగతా2లో...

# అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

● **హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**

**రాయపూర్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

**తిరుమల,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చా÷-లకెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

● **అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు**




**హైదరాబాద్నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయ ంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించా ల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# పూర్తికాలం సిఎంగా సిద్దరామయ్యే...

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. సీఎం సిద్ధరామ య్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

# పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయను ంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించ నున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినేట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

# హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

# మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం మూసివేసింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.


# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములి చ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన యాదాద్రి ఆదాయం

● **కార్తీకంలో 20 లక్షల 52 వేల మంది దర్శనం**



**యాదాద్రి,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** కార్తీక మాసం నేపథ్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భారీగగా భక్తులు దర్శించుకున్నారు. దేవాలయంలో భక్తుల రద్దీ ఎప్పటి లాగే భారీ స్థాయిలో నమోదైంది. ఈ మాసంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20 లక్షల 52 వేల దాటింది. భక్తుల సంఖ్య పెరగడంతో దేవాలయ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ కార్తీక మాసంలో యాదాద్రికి వచ్చిన మొత్తం ఆదాయం రూ.17 కోట్లు 62 లక్షలు 33 వేల 331. గతేడాది ఇదే కాలంలో వచ్చిన ఆదాయం రూ. 14 కోట్లు 30 లక్షలు 69 వేల 481. అంటే ఈసారి గతేడాదితో పోలిస్తే రూ. 3 కోట్లు 31 లక్షలు 63 వేల 850 అదనపు ఆదాయం స్వామివారి దేవాలయానికి వచ్చింది. అధిక భక్తులు, సేవలు, విరాళాలు, ప్రాసాద అమ్మకాల కారణంగా ఆదాయం పెరిగిందని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. కార్తీక మాసంలో యాదాద్రి యాత్రకు భక్తుల విశ్వాసం, ఆసక్తి ఏ స్థాయిలో ఉందో ఈ సంఖ్యలు మరోసారి రుజువు చేస్తున్నాయి.

# దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

● **ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా..?**

● **సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ విజేతలకు సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదం పట్ల హర్షం.

### -కాంగ్రెస్ నాయకులు గుంజ వీరస్వామి.



**బయ్యారం/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను అధికారికంగా రద్దు చేసింది. ఈ నిబంధనను ఎత్తివేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం పట్ల జగ్గు తండ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న సర్పంచ్,వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేసే అవకాశం లభించిందనీ,ఇప్పటి వరకూ ఈ నిబంధన కారణంగా అనేక మంది గ్రామీణ నాయకులు,ఆసక్తి ఉన్న అభ్యర్థులు పోటీ చేయలేకపోయారని వీరస్వామి అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా వృద్ధి శాతం స్థిరంగా ఉండటం,కుటుంబ నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన పెరగడం వంటి కారణాలపై పరిశీలించిన ప్రభుత్వం ఈ నిబంధన కొనసాగింపు అవసరం లేదని భావించింది.స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధుల సంఖ్యను విస్తరించడంతో పాటు, ప్రజాస్వామిక ప్రక్రియలో మరింత మంది పాల్గొనేలా అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో నిబంధనను తొలగించిందనీ ఈ సందర్భంగా వీరస్వామి అన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**సత్తుపల్లి/నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఈరోజు సత్తుపల్లి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నారపోగు రామ్ చరణ్, ముప్పాల కావ్య, షేక్ ఆస్పియా లు ద్వితీయ స్థానం సాధించి గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ మరియు సత్తుపల్లి విద్యాశాఖ అధికారి చేతులు మీదగా షీల్డ్ మరియు ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది.. విజేతులను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్, ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## నర్సంపేట లో ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు



**నర్సంపేట/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేటలోని మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జెండాను ఎగురవేశారు. అనంతరం మోపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాతూ మత్స్యకారులందరూ ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పై కప్పు కోసం రేకుల పంపిణీ



**రాయపర్తి/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాడిపెల్లి ఉప్పలయ్య ఇంటి పైకప్పు కోసం రేకులు కావాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నీ కోరగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11000 రూపాయల విలువ గల 4 రేకులను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఉప్పలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, బొమ్మినేని సురేందర్ రెడ్డి, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, బోయిని యాకయ్య, చిర్ర దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలి.

### -నవంబర్ 24న ధర్నాను జయప్రదం చెయ్యండి. --మండల సిఐటియు కన్వీనర్ వల్లాల వెంకన్న.



**బయ్యారం/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంఆర్సి ఆఫీస్ నందు ఎంఈఓ దేవేంద్ర చారి కి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి మెమోరాండం ఇచ్చారు. అనంతరం సంగిశెట్టి ఆదిశేషులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు చెల్లించడం లేదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పి కార్మికుల యొక్క శ్రమ దోపిడీ చేస్తున్నారు. నూతన చట్టాలను పేరుతోటి నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని వారుఎద్దేవ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు మూడువేల వేతనం ఇస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని వారు విమర్శించారు. ఇచ్చిన మెనూ ప్రకారం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని, పెరిగిన గుడ్ల ధరలకనుగుణంగా బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 28,29 మరిపెడలో జరుగు సిఐటియు 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నవంబర్ 24న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, యశోద,ఉపేంద్ర, లక్ష్మి,విజయ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

### బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



**సత్తుపల్లి/నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు గారి అధ్యక్షతన నిన్న సాయంత్రం సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ రానన్న స్థానిక సంస్థలలో ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో చాలా వ్యతిరేకత ఉందని దానివల్లనే ఇన్ని రోజులు ఏదో ఒక పేరుతో ఎన్నికల జరపకుండా తత్సారం చేసిందని, చివరికి హైకోర్టు మొట్టికాయలు వేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక సంస్థలు నిర్వహిస్తామని చెబుతుందని అన్నారు,అంతేగాని గ్రామపంచాయతీల పట్ల రేవంత్ రెడ్డి సర్కారుకు చిత్తశుద్ధి లేదన్నారు. అంతేగాక అంతకుముందున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని, కేవలం కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఇచ్చే నిధులే గ్రామపంచాయతీలకు శ్రీరామరక్షగా మారాయని, అంతేతప్ప రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నయా పైసా కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదన్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ ప్రెసిడెంట్లను అడిగితే తెలుస్తుంది అన్నారు. అంతేగాక గ్రామపంచాయతీలకు ఇన్ని రోజులు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, రావలసిన నిధులు మురిగిపోతున్నాయని అన్నారు. ఇవేమీ పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గరనుంచి డైరెక్ట్ గా గ్రామపంచాయతీలకు నిధులు గ్రామపంచాయతీ అకౌంట్లలో వేయటం జరుగుతుందన్నారు. కాబట్టి గ్రామాలలో భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ సత్తా చాటి అధిక సంఖ్యలో గ్రామపంచాయతీలను గెలవబోతున్నామన్నారు. కాబట్టి బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి. వీరంరాజు, సుదర్శన్ మిశ్రా,జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, నరుకుల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, గొర్ల ప్రభాకర్ రెడ్డి, బొర్రా నరసింహారావు, బానోత్ విజయ్ ,జిల్లా నాయకులు పడిగల మధుసూదన్ రావు, సీనియర్ నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మన్నెని నర్సిమూర్తి, ఆచంట నాగ స్వామి,ఆచంట సుబ్రహ్మణ్యం,పరసా రాంబాబు,మా ఊరి రఘునాథ్ రెడ్డి, మట్టా ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు వేముల లక్ష్మీనారాయణ, మంద శివ ,రాయల రమేష్ చౌదరి, సాయి,చందు, మెరుగు శేషగిరిరావు,మాదిరాజు శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పరీక్షలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి.

### -బెటాలియన్ అదనపు కమాండెంట్ అంజయ్య. -సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు

### -చెకుముకి విజేతలకు బహుమతులు.





**సత్తుపల్లి/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో గల సహజ ప్రతిభను, నైపుణ్యాలను, సామర్థ్యాలను అంచనా అంచనా వేయడం ద్వారా వారిని ప్రోత్సహించడానికి ప్రతిభ పరీక్షలు దోహదపడతాయని 15వ బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షలో విజేతలకు వారు ప్రధాన అతిథులుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గల మూఢనమ్మకాలను రూపుమాపడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. చెకుముకి విద్యార్థులలో ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలంలో పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన మొత్తం 20 పాఠశాలలకు చెందిన బృందాలు ఈ పోటీలో పాల్గొన్నాయి.

**విజేతలు వీరే..**

విజేతలుగా నిలిచిన వారిలో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో వాణి విద్యాలయం, టాలెంట్ స్కూల్ ,విశ్వశాంతి విద్యాలయం వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో జడ్ పి హై స్కూల్ బాలికల (అయ్యగారిపేట) పాఠశాల , జడ్ పి హై స్కూల్ సత్తుపల్లి పాఠశాల. గర్ల్స్ హై స్కూల్ అయ్యగారిపేట పాఠశాల , రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టీఎంఆర్ఎస్ సత్తుపల్లి బాయ్స్ ప్రథమ స్థానం పొందినారు. అదనపు కమాండెంట్ అంజయ్య , ఎంఇఓ రాజేశ్వరరావు , జేవీవీ రాష్ట్ర బాధ్యులు ఎల్ .వి రెడ్డి , టి. ప్రసాద్, సత్తుపల్లి మండల బాధ్యులు కె .వెంకటేష్, జె . మురళి మోహన్ ,కాకతీయ కళాశాల యాజమాన్యం మధు ,విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ తో నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

### -ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు



**రాయపర్తి/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** మొంథా తూఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ముద్ర సంఘం మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలో వివిధ గ్రామాలలో చెరువులు కూడా తెగిపోయాయి. దీనితో మత్స్యకారులు చెరువులలో పోసుకున్న చేపలన్ని కొట్టుకుపోయాయి. దీంతో మత్స్యకారుల ఆదాయ వనరు దెబ్బతిన్నదనీ అన్నారు. రేక్కాడితే గాని డొక్కాడని మత్యకారులు జీవనాధారం పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు మచ్య కారుల మండల అధ్యక్షులు మద్దిరబోయిన వెంకటేశ్వర్లు మండల మత్స్యకారులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,శ్రీనివాస్ ,యాకయ్య, సుధాకర్ ,ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## .ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు

**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త) :** ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామం లో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తాటికొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు అధ్యక్షతన జెండా ఆవి ష్కరణను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు, కుల పెద్ద మనుషులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముది రాజుల ఐక్యతను చాటుతూ,రాబోయే రోజుల్లో రాజ్యా ధికార దిశగా అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలలో జరిగేఅన్యాయాన్ని ఖండిస్తూ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బిసి -డి నుండి బీసీ - ఏ కు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం మీద, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి మన బల నిరూపణ చేయాల్సిన అవసరం ఎంతోఉందని మాట్లా డారు. అలాగే పేరుకు కులానికి గొప్ప అయిన కూడా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మనం ఎంతో వెనుకబడి ఉన్నామని, కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో జనాభా ఉన్నటువంటి ముదిరాజులు అగ్ర వర్ణల కింద బానిసత్వం వీడి ఎటువంటి ఎన్నికలు వచ్చినా ముదిరాజ్ లు అందరు ఐక్యంగా ఉండి అత్య ధికంగా గెలిపించుకునేందుకు మా ఓట్లు ఏన్నీ మాకు సీట్లు ఎన్ని అనే నినాదంతో ఉద్యమంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కుల వృత్తికి ఆధారం అయినటువంటి రిజర్వాయర్లను



చెరువుల ను కుంటలను కొందరు స్వార్ధపరులు అక్రమదారులు కబ్జా చేస్తున్నారని, అటువంటి వారిని ప్రభుత్వ సహా యంతో మళ్లీ చెరువులను కుంటలను పునర్ వైభవం తీసుకువచ్చి అక్రమ దారులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండ ల గౌరవ అధ్యక్షుడు నారబోయిన గోపాల్,మత్స్యశాఖ సొసైటీ మాజీ డైరెక్టర్ రొయ్యల కనకయ్య, తాటికొండ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ పండుగ భద్రి, పెద్దమ్మ గుడి చైర్మన్ పర్ష రాజు, యూత్ అధ్యక్షు డు నీల రాజు, పెద్ద మనుషులు పర్ష రాజు, నారబోయి న రాజు,పండుగ శ్రీనివాస్, పండుగ రవి, నారబోయిన వెంకటయ్య,నారాబోయిన శ్రీనివాస్, మారబోయిన ఎల్లస్వామి,పండుగ బుచ్చయ్య,పండుగ ఉప్పలయ్య, పండుగ వెంకటయ్య,కొమరయ్య, రాజేందర్,పండుగ నరసింహులు,గూడెల్లి మల్లయ్య,నల్లభుజంగం, గూడె ల్లి రాజు, నీల నరసయ్య, ఈర్ల యాదగిరి,గుర్రం రాజు, బోయిని వెంక టేష్, తరాల గట్టయ్య, నరసింహులు, పిట్టల అశోక్, పుట్ట అశోక్, యారా కుమారస్వామి, నారాబోయిన రాజమౌళి,నారాబోయిన శ్రీనివాస్, రామాంజనేయులు, యాదగిరి,నాగరాజు,రాజు, నార బోయిన సతీష్, నారబోయిన రంజిత్, నారబోయిన ప్రశాంత్,పండుగ కుమార్ స్వామి,పండుగ వీరస్వామి, మావురప్ నరేష్, నవీన్, చొక్కం తిరుమలేష్, చోక్కం కనకయ్య, చోక్కం సాయితేజ, తదితరులు పాల్గొన్నా రు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన డిఈ రాంబాబు

**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని సముద్రాల గ్రామ శివారు నారాయణపురంలో వరుసగా శు క్రవారం 2 వ రోజు నూతన 33/11కేవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మానా నికి డిఈ ఆపరేషన్ ఘనపూర్ స్టేషన్ (ఎన్పిడిసిఎల్) వై రాంబాబు గ్రామ ప్రజలతో కలిసి స్థలపరిశీలన నిర్వ హించారు. ఈ సందర్భంగా డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా ఇప్పటికే సాగరం,కొండాపూర్ గ్రామాల్లో రెండు సబ్ స్టేషన్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నా రు. వాటికి తోడు లింగంపల్లి, నష్కల్, రాఘవాపూర్, పల్లగుట్ట తదితర ప్రాంతాలతో పాటు శుక్రవారం నారా యణపురం లో రెండోరోజు ఉపకేంద్రం నిర్మానికి అను వైన ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. అతి త్వరలో ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నత అధికారుల సహకారంతో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిం చి లోఓల్టేజ్, ఓవర్లోడ్ లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో ఇప్పటికే అదనపు విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేయడమే కాకుండా,



విపత్కర సమయాల్లో బ్రేక్డౌన్ల తక్షణ పరిష్కారానికి 11 కేవి లైన్లతో పాటు ఎల్టిలైన్ ఏబిస్విచ్ లను ఏర్పాటు చేసే కార్యక్రమం అమలులో ఉందనిఅన్నారు. వదులు గాఉన్న విద్యుత్ తీగలనుగుర్తించి మధ్యస్థంబాలను నాటిస్తున్నామని, ప్రమాధకర ప్రదేశాలను గుర్తించి విద్యుత్ నియంత్రికల గద్దెల ఎత్తును పెంచే పనులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సంభంది త ఏఈలు ప్రతీ వారం రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించి సమస్యలను అక్కడికక్కడేపరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చి వారికి అవసరమైన సామాగ్రిని అంది స్తూ,ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రైతులు వ్యవసాయ భూముల్లో బోరు,బావుల మోటా ర్లకు తప్పనిసరిగా ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించి, కెపాసిటర్లనుభిగించి విద్యుత్ సరఫరాను ఆదా చేయా లని,బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులను సక్రమం గా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఘన పూర్ పి రణధీర్ రెడ్డి, శివునిపల్లి ఏఈ శివకుమార్, లైన్ ఇన్స్పెక్టర్ కాలురామ్, లైన్మెన్ సాయిబాబు,సర్వే సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలో హార్వెస్టర్ కొరత

## -రైతులు విలవిలలు

**హనుమకొండ బ్యూరో /నవంబర్21(జర్నలిస్టు వార్త)** :హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో పంటలు భారీగా దెబ్బతిన్నాయి. అప్పటికే నష్టపోయిన రైతులు ఇప్పుడు వరి కోత కోసం హార్వెస్టర్ యంత్రాల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి కోస్తామని సిద్ధమైనప్పుడు హార్వెస్టర్ యంత్రాలు దొరకక రైతులు విలవిలాడుతున్నారు. ప్రైవేట్ హార్వెస్టర్ యజమానులు వసూలు చేస్తున్న అధిక చార్జీలు, మరో వైపు యంత్రాల కొరత%% రైతులను ఆందోళనకు



గురిచేస్తున్నాయి.

ఇక వాతావరణ కేంద్రం వరుసగా వర్షాల హెచ్చరికలు జారీ చేయడంతో రైతులు మరింత గందరగోళానికి



గురయ్యారు. ఎప్పుడు వర్షం పడుతుందో, అప్పటికిప్పుడే కోత పూర్తి చేయకపోతే మిగిలిన పంట కూడా నష్టపోతుందనే భయం వెంటాడుతోంది. హార్వెస్టర్ యంత్రాల కొరతను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని యంత్రాలను అదనంగా పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

# పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజాసేవ బలోపేతం: కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**హనుమకొండ బ్యూరో/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మహా వైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. గుండె, ఎముకలు, మహిళా వ్యాధులు, మూత్రపిండాలు, నరాలు, జీర్ణవ్యవస్థ, సాధారణ వైద్యం వంటి విభాగాలకు చెందిన నిపుణులు పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు విస్తృత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఎముక దృఢత, కొవ్వు పదార్థాలు, గుండె స్పందనలు, గుండె చిత్రీకరణ, కాలేయ పరీక్ష, రక్తంలో చక్కెర, సంపూర్ణ రక్త పరిశీలన వంటి పరీక్షలు చేశారు.

పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని కమిషనర్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరాన్ని సిబ్బంది తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. శిబిరం ఏర్పాటు చేసిన ఆసుపత్రి యాజమాన్యం, వైద్య నిపుణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ కేంద్రమున్న ఔషధశాల తరపున ఐదు లక్షల రూపాయల విలువైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు మండల ఉప పోలీసు అధికారి అంకిత్ కుమార్, అదనపు అధికారులు రవి, సురేశ్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాలస్వామి, ఆరోగ్య అధికారి అప్పయ్యతో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్



**నర్సంపేట/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** జన విజ్ఞాన వేదిక నర్సంపేట వారు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరిశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో నర్సంపేట ప్రభుత్వ. పాఠశాల ప్రథమ స్థానం సాధించి ప్రతిభను చాటుకున్నారు.

ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులు రితీష్, జయంత్, హేమంత్లకు ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత వల్ల వచ్చిన ఈ విజయాన్ని అందరూ అభినందించారు.

# విద్యుత్ వైర్ తెగి పాడిగేదె మృతి



**భీమదేవరపల్లి/నవంబర్21 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మండలం ముల్కనూర్ గ్రామంలో విద్యుత్ వైర్ తెగి పడడంతో పాడిగేదె మృతి చెందింది. ఇదే గ్రామానికి రైతు గిరబోయిన వెంకట్రాజం తన వ్యవసాయ పొలం వద్ద రోజులాగే పాడిగేదెను మేత కోసం వదిలిపెట్టాడు. అక్కడే తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మేలురకం పాడి గేదె కరెంటు తీగలకు బలికావడంతో పాడిరైతు, అతని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సుమారు రూ.1,20,000 విలువైన పాడిగేదె మృతి చెందడంతో తాము రోజువారీ ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక.



**బయ్యారం/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొమురం భీమ్ మినీ స్టేడియంలో రెండు రోజుల పాటు ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడాపోటీలు గురు వారం ముగిసినట్లు ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ బానోత్ వాలు తెలిపారు. ఈ సందర్భంగా వాలు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో 19,20,రెండు రోజులు జరిగిన ఐటిడిఎ క్రిడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వాలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అండర్ 17 వాలీబాల్ నందు పార్దు కార్తిక్ 10 వతరగతి, అండర్ 17 విభాగంలో ఎంపిక చేశారు. క్యారమ్స్ నందు టి.జస్వంత్ 10వ తరగతి,ఎం.చరణ్,9వ తరగతి అండర్ 17 విభాగంలో చెస్ నందు జి. చరణ్ 10 వ తరగతి ఎంపికయ్యారన్నారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్ బాబు,పీడీ బి.వాలు నాయక్, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అభినందించారు.

# ధర్మసాగర్‌లో మత్స్యకారుల దినోత్సవం ఘనంగా

## - ముదిరాజ్ సంఘం ఐక్య శక్తి ప్రదర్శన




**హన్మకొండ బ్యూరో/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలో మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం జోష్‌గా, ఉత్సవ వాతావరణంలో నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ముదిరాజ్ కులస్తులు భారీగా హాజరై ఐక్యత శక్తిని చాటారు. కార్యక్రమం కోసం ప్రత్యేక అలంకరణలు, సాంప్రదాయ సత్కారాలతో నిర్వహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఉదయం ప్రారంభమైన వేడుకల్లో కుల పెద్దమనుషులు, గ్రామ పెద్దలు, గుడి కమిటీ సభ్యులు, యువత, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొని శోభను తెచ్చారు. సంఘం అధ్యక్షులు మేడబోయిన సుధాకర్, ఉపాధ్యక్షులు ముప్పారపు అశోక్, కార్యదర్శి రాయిల్ల శేఖర్, డైరెక్టర్లు అబ్రవేణి నాగరాజు, ముప్పారపు రజినీకాంత్, యాట సక్కుబాయ్, సురుగురు రాజు, ముప్పారపు రాజు కార్యక్రమం మొత్తం పర్యవేక్షించారు. ప్రత్యేకంగా హాజరైన పెద్దమనుషులు యాట శ్రీనివాస్, కొలిపాక రాములు, శోభనమేని సారయ్య, వెంగల సాంబమూర్తి, కొంతం రమేష్, రాయిల్ల సాంబరాజు, పెసరు రాజయ్య, సురుగురు కమలాకర్, మేడమేని రాజు, ల్యాగ సాంబరాజు, ముప్పారపు సాంబరాజు మత్స్యకారుల పరిరక్షణ, అభివృద్ధి కార్యకలాపాలపై కీలక సూచనలు చేశారు. నాయకులు మాట్లాడుతూ మత్స్యకారుల త్యాగాలు, జీవన విధానం, సమాజానికి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, సంఘటిత శక్తితో ముందుకు సాగితే కుల అభివృద్ధి మరింత వేగపడుతుందని పేర్కొన్నారు. యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ముదిరాజ్ జెండా ఆవిష్కరించిన మత్స్య సొసైటీ జిల్లా అధ్యక్షుడు నీల రాజు



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త) :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,ముదిరాజ్ మహాసభ11వ వార్షికోత్సవం సందర్భంగా చిల్పూర్ మండ లంలోని చిన్న పెండ్యాలలో జనగాం జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు నీల రాజు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీల రాజు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవం సమావేశంలో ముదిరాజులకు మత్స్యకారులకు 18 సంవత్సరాలనిండిన యువతీ యువకులకు సభ్యత్వాలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ చేపలు పంపిణీ చేసే కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు తప్పనిసరి గా కౌంటింగ్ చేసుకోగలరని తెలిపారు. ముదిరాజులు ఐక్యంగా ఉండి అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగేశ్వర్, రాజన్ బాబు, సోమయ్య, వెంకటేశ్వర్లు, పుప్పాల రవి, ఉపేందర్, రమేష్, నాగేష్, పెద్దమల వైకుంఠం, నరసింహస్వామి, నాగేష్,పుప్పాల రంజిత్ , తంగళ్ళపల్లి రాజయ్య,ఈర్ల నరసయ్య, సోమయ్య, రాజయ్య,రంజిత్,శ్రీనివాస్,పాల్గొన్నారు.ప్రపంచ మత్స కారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా కొత్త పెల్లి గ్రామంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించి జెండా ఎగడవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షు డు మారబోయిన రమేష్, ఉపాధ్యక్షు లు మరబోయిన యకరాజు,కమిటీసభ్యులు మారబోయిన శివకుమార్, లింగస్వామి, మారబోయిన రాజు, గట్టయ్య, మారబో యిన దశరథ్, రాజేష్,నాగరాజు,యాకరాజు, అజయ్, పాల్గొన్నారు.

# సీనియర్ కార్యకర్త మామిళ్ల కొమురయ్యకు నేతల నివాళులు



**వర్ధన్నపేట/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** దమ్మనపేట గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త మామిళ్ల కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక నాయకులు ఆయన ఇంటికి చేరుకుని భౌతిక దేహాన్ని వీక్షించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, గ్రామ సర్పంచ్ మంగ తిరుపతి రెడ్డి, గ్రామ ఇన్‌చార్జిలు సిల్వర్ కుమారస్వామి, దుగ్యాల మాధవరావు, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, మాజీ సర్పంచ్ బలక్కల రాజు, అంకేశ్వర శ్రవణ్, గడ్డం అశోక్, రాజశేఖర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పిన నాయకులు కొమురయ్య మరణం పార్టీకి నష్టమని పేర్కొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్

**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త) :** జల సంజయ్ జన భగీ దారి1.0 కార్యక్రమం లో భాగం గా జాతీయస్థాయిలో జిల్లాకి అవార్డువచ్చిన సందర్భం గా క్షేత్ర స్థాయి లో కృషి చేసిన వివిధ శాఖల అధికారు లకు శుక్రవారం కలెక్టర్ అవార్డు ప్రధానం చేసారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ చేతుల మీదుగా చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫత్తేపూర్ గ్రామ వాస్త వ్యులు బాపు నాయక్ ఉత్తమ అవార్డు అందుకున్నా రు. ఈ




సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే కేంద్ర,రాష్ట్ర స్థాయి లో పలు అంశాల్లో జిల్లా కి అవార్డులు వచ్చాయన్నా రు. ఈ సందర్భంగా బాపు నాయక్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.జిల్లా అధికారుల సూచనలు తూచ తప్పకుం డా పాటిస్తూ ప్రజలకు మరింత సేవలు అందిస్తానని అన్నారు. తనకు ఈ అవార్డు రావడం కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీ వో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డి ఆర్డీ ఓ వసంత,డిపిఓ,వివిధ శాఖలకుచెందిన జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నారుగూడెంలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం ఘనంగా



**తల్లాడ/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):**అన్నారుగూడెం శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం భక్తిరసమయంగా జరిగింది. స్వామి శరణం చాంటింగ్స్‌తో ప్రాంతం మార్మోగింది. ప్రత్యేక పూజలు, శాస్త్రోక్త కర్మకాండలతో కార్యక్రమం కన్నుల పండుగగా నిలిచింది. కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో పలుకరించి ఆశీర్వాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దొడ్డ నరేష్ (గురుస్వామి), లింగం స్టాలిన్ స్వామి, మారెళ్ళ వెంకటేశ్వర్లు స్వామి, రాయల నరసింహారావు స్వామి, చీకటి నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

**వేలేరు/నవంబర్21(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రజాసాంస్కృతిక కళాకారులను రాష్ట్రప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల కుమార్,గౌరవఅధ్యక్షుడు రొయ్యల రాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని శాలపల్లిలో జరిగిన తెలంగాణ రాష్ట్రమహాసభల సందర్భంగా హనుమకొండ జిల్లా నూతన కమిటి, వేలేరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనలో కళాకారులదే కీలక పాత్ర అని కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలను తమకళాప్రదర్శనల ద్వారా ఏకతాటిమీదికి తీసుకువచ్చిన ఘనత కేవలం కళాకారులకే



చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాటి ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు నివ్వలేదని గుర్తు చేశారు.నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను విస్మరిస్తూ కళాప్రదర్శనలు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వడం వలన ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు మొండిచేయే మిగిలిందని అన్నారు.కళాకారుల హక్కుల సాధన కోసం కళాకారులు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఏకంకావల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐక్యపోరాటాలతోనే మనహక్కులు సాధించుకోవడంకోసం సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి ఎండోమెంట్ కమీషనర్ ద్వారా అన్ని ఇ ఓ లకు నోటీస్ పంపించి అన్ని పుణ్యక్షేత్రాలలో, బ్రహ్మోత్సవాలలో, కళావేధికలలో కళాప్రదర్షణలు జరిగేలా కోరాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకమటీ సభ్యులు రొయ్యల రాజు, కుడుముల కుమార్, కొయ్యడ చంద్రయ్య, మంచోజు సత్యనారాయణ, పెద్దమ్మ రజిత, అన్నారపు రాధిక, గోలి కవిత, నీలం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మారుపాక వెంకటస్వామి, మేకల జాను, సట్ల కవిత, మండలకమిటీ సభ్యులు స్వరూప, వెంకటలక్ష్మి, చంద్రమౌళి, రాజమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం







**వర్ధన్నపేట/నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని వర్ధన్నపేట మండల కేంద్రం ఫిరంగిగడ్డ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో మండల అధ్యక్షుడు పిట్టల భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మత్స్య పతాక ఆవిష్కరణను మత్స్యశాఖ అధ్యక్షుడు భూమా సుధాకర్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లాచీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ%ొ% "డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ స్థాపించిన ముదిరాజ్ మహాసభ 11 ఏళ్లు పూర్తి చేసుకుని మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వంతు పాటిస్తోంది. ఐక్యతే మన బలం" అని పేర్కొన్నారు.మండల అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ తాజాగా వచ్చిన మొంతా తుఫాన్ కారణంగా చెరువుల్లో వేసిన చేపపిల్లలు వరదలో కొట్టుకుపోయి మత్స్యకారులు తీవ్ర నష్టం చవిచూశారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. చేపపిల్లల పంపిణీ సకాలంలో చేయాలని, అవసరమైతే నగదు బదిలీ చేయాలని ఎమ్మార్వో విజయసాగర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ముదిరాజ్ మహాసభ నాయకులు సంగినేని బీమ్ రాజ్, నారెల్లి సుధాకర్, పొన్నం స్వామి, కుక్కల రాకేష్, ముద్రబోయిన రాజు, బోనాల హరీష్, వివిధ గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు, కులపెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు

## సైన్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**భీమదేవరపల్లి/నవంబర్21 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వసంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి మారెపల్లి సునీత రాణి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మక శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ముల్కనూర్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని తమ ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవాలని అన్నారు. వేదికపై ఉపన్యాసించిన విద్యార్థులను అభినందించి గణిత జ్ఞానం, శాస్త్రీయ జ్ఞానం పొందాలన్నారు. జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ






హెచ్ పౌరుల ప్రాథమిక విధులను తెలియజేస్తుందని, ప్రజలలో శాస్త్రీయ వైఖరులు, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండటం పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలో జిల్లా స్థాయి పోటీలకు 12 పాఠశాలలు పాల్గొనగా జిల్లా పరిషత్ విభాగంలో గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం. సంహిత, ఏ. చైతన్య, కె.నాగేశ్వరి ప్రథమ స్థానంలో నిలిచారు. వంగర ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.శాంతన్, ఎన్. రితీష్ ఎం. అరుణ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. గురుకుల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు సిహెచ్. సాయి, జె. కార్తీక్, సిహెచ్. అఖిల ప్రథమ స్థానం సాధించారు. వంగర గురుకుల విద్యార్థులు టి.శిరీష ఎం.శ్రీనిధి సాన్వి గౌడ్ ఉత్తమ నైపుణ్యంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రవీందర్, వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు డాక్టర్ కిషన్, అశోక్, జీవనజ్యోతి, స్వర్ణలత, నాగలత, కృష్ణమూర్తి, నవదీప్, వెంకటేశ్వర్లు, మోహన్, సునంద, సురేష్, శ్రీను నాయక్, ఆర్. సదానందం, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# దిశా సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచనలు






**వరంగల్/నవంబర్21 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన దిశా కమిటీ సమావేశం తారాస్థాయిలో కొనసాగింది. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు జిల్లా అభివృద్ధి పనుల్లో వేగం అవసరమని అధికారులకు స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రహదారి నిర్మాణాలు, కల్వర్టులు, గ్రామీణాభివృద్ధి పనుల్లో జాప్యం ఉండకూడదని



గట్టిగానే ఆదేశించారు. సేవలు ప్రజలకు సమయానికి చేరాలంటే శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కేంద్ర%-%రాష్ట్ర పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పారదర్శకతను కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా



వెంటనే పరిష్కరించాలన్నారు. పనుల్లో నాణ్యతకు రాజీపడకూడదని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి.ఆర్.ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ రామిరెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# హిసర్‌లో మంద కృష్ణ మాదిగతో రాజస్థాన్ దళిత నేతల భేటీ

**తల్లాడ/ నవంబర్ 21 (జర్నలిస్ట్ వార్త):** హర్యానా రాష్ట్రం హిసర్ పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారితో రాజస్థాన్‌కు చెందిన దళిత నేతలు, దళిత మేధావులు గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయడంలో నిర్లక్ష్యం, దళితుల ఆత్మగౌరవం%-%మౌలిక హక్కులను కాపాడడంలో వ్యవస్థలు వైఫల్యం చెందుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక దేశవ్యాప్తంగా ఉన్న దళిత పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కూడా మౌనం వహించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.గవాయి పై జరిగిన దాడికి నిరసనగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిర్వహించిన




పోరాటాలను మంద కృష్ణ మాదిగ వివరించారు. అక్టోబర్ 13న అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట, 17న మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, నవంబర్ 1న వేలాది మందితో 'ఛలో హైదరాబాద్', నవంబర్ 17న 'ఛలో ఢిల్లీ'గా నిర్వహించిన ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనల ప్రాధాన్యతను ఆయన వివరించారు. అంబేద్కర్%-%బాబూ జగజీవన్ రామ్ కాలం నుండి నేటి వరకు దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న పోరాటాలు, సాధించిన విజయాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. భవిష్యత్‌లో జరగబోయే ప్రతి పోరాటంలో మంద కృష్ణ మాదిగ వెంట హర్యానా దళితులు నడుస్తామని నేతలు తమ ఐక్యతను ప్రకటించారు. ఈ సమావేశాన్ని ఉత్తర భారత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇంచార్జి కదర్ల నవీన్ సమన్వయం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం




**రాయపర్తి/నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన మచ్చ అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.విషయం తెలుసుకున్న అశోక్ బాల్య మిత్రులు 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రవి,షేక్ రఫీక్,ఎండీ ఫెరోజ్ ఖాన్,జెరిపోతుల యాకయ్య,ఎండీ అఫ్రోజ్ ఖాన్, అంకయ్య, విష్ణు,శంకరాచారి,రాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## వైరా రోడ్డంతా బెల్ట్ షాపుల అల్లరి
# ఎక్సైజ్ రాత్రి దాడులతో కలకలం!

**వైరా/నవంబర్21(జర్నలిస్ట్ వార్త):**వైరా రోడ్డుపై ఎలాంటి పూచీ లేకుండా ఎక్సైజ్ అధికారులు అకస్మాత్తుగా దూకుడుపట్లు దాడులు చేయడంతో ఖమ్మం జిల్లాలో సంచలనం రేగింది. తారీకు రాత్రి ఎవరికీ వాసన రానీయకుండా రహస్యంగా దాడులు జరిపిన అధికారులు మూడు బెల్ట్ షాపుల్లో మద్యం పట్టుకున్నట్లు సమాచారం. అయితే పట్టుబడిన మద్యం రకం ఏది? సంబంధితులపై కేసులు నమోదు అయ్యాయా? అనే విషయంపై అధికారులు మౌనం పాటించడం చర్చనీయాంశమైంది. ఇక ఉదయం 6 గంటలకే పట్టుబడ్డ అదే బెల్ట్ షాపులు మళ్లీ తెరుచుకుని అమ్మకాలు సాగించడం స్థానికులను మరింత మండిపడేలా చేసింది. "ఎక్సైజ్ దాడులు పగటి పూట కాగితం మీద జరిగాయా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజల ఆవేదన-ఆగ్రహం

రోజూ వేలాదిమంది రాకపోకలు సాగించే ఈ రోడ్డుపై బెల్ట్ షాపులు, వైన్స్ షాపులు ఎక్కువగా ఉండడంతో మద్యం తాగిన వారి అల్లర్లు అదుపు తప్పుతున్నాయంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."విద్యార్థుల కళ్ల ముందు బెల్ట్ షాపులు ఉండటం మా పిల్లల భవిష్యత్తును అగం చేస్తోంది" అని తల్లిదండ్రుల ఆరోపణ."రాత్రివేళ మద్యం మత్తులో తిరిగేవారి వల్ల బయటికి రావడం భయంగా మారింది" అని మహిళల వేదన.

### తక్షణ చర్యలు కోరుతున్న ప్రజలు

జన నివాసాలు, స్కూళ్లకు సమీపంగా ఉన్న ఈ బెల్ట్ షాపులను ఇప్పటికైనా ఊరి బయటకు తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "మండల అధికారులు కలసి చర్యలు తీసుకోకపోతే, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళలు హెచ్చరించారు.

# నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

### గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు




హైదరాబాద **నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):**
ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5-0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరఫున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు.ఈ మేరకు రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు,
ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

# అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

### ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేస్తూ ఆదేశం

న్యూఢిల్లీ, **నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):** అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్శిటీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశామని, అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి యూనివర్శిటీకి చెందిన పలువురు వైద్యులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ర్యాప్తు సంస్థలు క్యాబ్ డ్రైవర్, మతాధికారి, ఉర్దూ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. క్యాబ్ డ్రైవర్ ధౌజ్ గ్రామానికి చెందినవారు కాగా, మిగిలిన ఇద్దరు నుహ్ జిల్లాకు చెందిన వారని పేర్కొన్నాయి. సోహ్నా సమీపంలోని రాయ్‌పూర్ గ్రామంలోని షాహిజామా మసీదు నుండి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

# స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం


### -దేశభక్తులకు తారక మంత్రం వందేమాతరం -బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్.






**రాయపర్తి/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):**
మండల కేంద్రంలో శుక్రవారం వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి ,అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహెూద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు.లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు.భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంతమైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్ఫూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహెూద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్, బీజేవైఎం జిల్లా నాయకులు పెండ్యాల గణేష,మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ , మండలం ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు,మండల కార్యదర్శి కొంగ అశోక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్, ఎస్టీ మోర్చా మండల నాయకులు సోడియా సురేష్ నాయక్,బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బండలకు పట్టాలు బ్యాంకుల్లో లోన్లు
# ఖమ్మం జిల్లాలో కోట్ల భూముల దందా!






**ఖమ్మంబ్యూరో/నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు, చెరువుల బండలు, పశువుల మైదానాలురహస్యంగా కొందరి చేతిలోకి వెళ్లిపోయాయి.రెవెన్యూ అధికారులు కృత్రిమంగా బండలకు పట్టాలు ఇవ్వగావెంటనే ఆ పట్టాలను ఆధారంగా చేసుకుని ఒక ప్రైవేటు బ్యాంకు మేనేజర్ లోన్లు మంజూరు చేసినట్టు బయటపడింది. ఈ మొత్తం వ్యవహారాన్ని 40ఏళ్ల ఒక యువకుడు నుంచి మేనేజ్ చేస్తున్నాడని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. అధికారులను, బ్యాంకు కార్మికులను, మధ్యవర్తులను చాకచక్యంగా కలుపుకుంటూకోట్ల రూపాయల భూములను కబ్జా చేసేందుకు పక్కా ప్లాన్ వేసినట్టు సమాచారం. ఇదంతా చూస్తూనే ఉన్న జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఎందుకు కళ్ళు మూసుకున్నారని ప్రజల్లో ఆగ్రహం ఉధృతం అవుతుంది."మన భూములు పోతున్నాయిబండలు బంగారమవుతున్నాయిమాఫియా చేతిలో వ్యవస్థలు కుప్పకూలుతున్నాయి" అని బాధితులు వేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి%-%ఇసుక మాఫియా బెడద, రాజకీయ వర్తకులు, నకిలీ రెవెన్యూ నోట్లుకలిసి ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ప్రజలను భయంతో ఉంచుతున్నాయి.
స్థానికుల ప్రకారం"రోజు గడప దగ్గరే దందా జరుగుతోందిఎవరు చూస్తారో, ఎవరు ప్రశ్నిస్తారో అన్న భయం ఎవరికి లేదు" అంటున్నారు. పట్టించుకోని అధికారులు, అడిగినా సమాధానాలు లేని శాఖలు, ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలు
ఈ కథనం పూర్తిగా వెలుగులోకి వస్తేఖమ్మం జిల్లాలో పెద్ద సంచలనం చోటు చేసుకోవడం ఖాయం.
ఈ దందాకు ఎవరు అండ? ఎవరు లబ్ధిదారులు? అసలు మాఫియా మూలం ఎక్కడ?
ఇంకా వివరాలు త్వరలో

# హీరా గ్రూప్ ఎండీకీ షాక్.. రూ.19 కోట్ల విలువైన స్థిరాస్తి వేలం

హైదరాబాద **నవంబర్ 21(జర్నలిస్ట్ వార్త):**
హీరా గ్రూప్ ఎండీ నౌహీరా షేక్?కు సంబంధించిన రూ.19.64 కోట్ల విలువైన స్థిరాస్తిని ఈడీ వేలం వేసింది. హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు ఈడీ ప్రకటించింది. అటాచ్ చేసిన ఆస్తులను విక్రయానికి పెడుతున్నట్లు తెలిపింది. అధిక వడ్డీ ఆశ చూపి దేశవ్యాప్తంగా రూ. 5,900 కోట్లతో హీరా గ్రూప్ బోర్డు తిప్పేసింది. దేశవ్యాప్తంగా 52కు పైగా



కేసులు నమోదయ్యాయి.36 శాతం వడ్డీ ఆశ జూపి హీరా గ్రూప్ గతంలో పెట్టుబడిదారుల నుంచి వేల కోట్ల రూపాయలను సమీకరించింది. కానీ అసలు, వడ్డీ ఇవ్వకుండా బాధితులను మోసం చేసింది. ఈ క్రమంలో హీరా గ్రూప్‌నకు చెందిన రూ.428 కోట్ల విలువ చేసే ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ. 93.63 కోట్ల విలువైన ఆస్తులను వేలం వేసింది. ఈ వేలం ద్వారా సమీకరించిన మొత్తాన్ని బాధితులకు అందజేయనుంది.